మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :143 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 20-10-2024 పేజీలు :4 వెల : 2రూ

## మూసీ ప్రాజెక్టుపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం

నమస్తే హైదరాబాద్ : మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుపై అధికార ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. మూసీ నిర్వాసితులకు మద్దతుగా కొందరు బుల్డోజర్లకు అడ్డం పడతామని అంటున్నారని.. అలాంటి వారి కోసం బుల్డోజర్లను సిద్ధం చేశానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ నిర్వాసితుల కోసం మూడు నెలలు కాదు మూడేళ్లు అక్కడ ఉంటానని.. మూసీ ప్రాంతంలో ఉండటం తనకు కొత్త కాదని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్టు పేరుతో పేదల ఇళ్లు కూలుస్తామంటే ప్రభుత్వానికి సహకరించే ప్రసక్తి లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టంచేయడం.. ఇప్పుడు మరింత హీటెక్కించింది.. మూసీ నిర్వాసితుల కోసం బీజేపీ ఉద్యమం ప్రారంభించింది.. వారికి మద్దతుగా రేపు ఆందోళనకు దిగనుంది..మూసీ పక్కన మూడు నెలలు ఉండేందుకు తాను సిద్ధమంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు.. మూసీపై సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామన్నారు. నాగోల్‌లోని మురుగు శుద్ధి కేంద్రాన్ని మాజీ మంత్రులు, జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు,



ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది బ్యూటిఫికేషన్ కాదని %ొ% లూటిఫికేషన్ అని అన్నారు. మూసీ నిర్వాసితులకు ఇస్తున్న ఇళ్లు కూడా కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లే అన్నారు. మూసీ నది లోతు పెంచి %ొ% కోల్‌కతా వంటి నగర నిర్మాణం చేయాలన్నారు. మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, వారి తరఫున న్యాయపోరాటం చేస్తామన్నారు.

పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి..

ఇదిలాఉంటే.. మూడు నెలలపాటు తాను మూసీ నది పక్కన నివాసం ఉండేందుకు తాను సిద్ధమేనని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. మూసీ పరీవాహక ప్రాంతాలైన లంగర్ హౌస్ డివిజన్‌లోని రాందేవ్ గూడ, బాపూనగర్ ప్రాంతాలను సందర్శించిన కిషన్ రెడ్డి.. స్థానికులతో మాట్లాడారు. పేదల ఇంటిని కూల్చివేసి.. ఆ స్థలంలో సుందరీకరణ చేస్తామనుకుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. ముందు రిటైనింగ్ వాల్ కట్టాలని ప్రభుత్వానికి సూచించారు. ముఖ్యమంత్రికి చేతనైతే మూసీలో వ్యర్థాలు కలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మంత్రి పొంగులేటి ఏమన్నారంటే..

మూసీపై ప్రతిపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయన్నారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అభివృద్ధి చేస్తామంటే బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు అడ్డుకున్నా మేం వెనక్కి తగ్గమని చెప్పారు. పేదల జీవితాలు మార్చడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని.. ఏం చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో బీఆర్ఎస్ సూచనలు ఇవ్వాలన్నారు. మంచి సూచనలు చేస్తే తప్పకుండా స్వీకరిస్తామంటూ పేర్కొన్నారు. నల్గొండ ప్రజలను రెచ్చగొడుతున్నారని కేటీఆర్ అవాస్తవాలు చెబుతున్నారంటూ మంత్రి కోమటిరెడ్డి ఫైర్ అయ్యారు.

## గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు పటిష్ఠ బందోబస్తు..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, అక్టోబర్ 19: తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం గ్రూప్ 1 అభ్యర్థులు సచివాలయం వద్దకు చేపట్టిన ర్యాలీలో తీవ్ర ఉద్రిక్తత నెలకొన్న సంగతి తెలిసిందే. పోలీసులు ఎంట్రీతో బీజేపీ, బీఆర్ఎస్ నేతలతోపాటు పలువురు గ్రూప్ 1 అభ్యర్థులను కూడా పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్లకు తరలించారు. ఇలా ఓ వైపు రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు ఆందోళన చేపడుతుంటే.. మరోవైపు టీజీపీఎస్సీ చకచకా పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే హాల్ టికెట్లు జారీ చేసింది. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన శనివారం తెలిపారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేసినా, అవాంతరాలు కలిగించినా.. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఆ మేరకు మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలుజరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని డీజీపీ జితేందర్ చెప్పారు. కాగా మొత్తం 563 గ్రూప్ 1 ఖాళీల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 21 నుంచి జరగనున్న టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 31,382 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. అక్టోబర్ 21 నుంచి 27 వరకు హైదరాబాద్ పరిధిలో మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 7 పేపర్లకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆయా తేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పరీక్ష ఉంటుంది. పరీక్ష ప్రారంభానికి మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు మాత్రమే కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. అభ్యర్థులు సమయపాలన కచ్చితంగా పాటించాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.

## మియాపూర్ మెట్రో స్టేషన్ కింద అగ్ని ప్రమాదం..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్‌లోని మియాపూర్ స్టేషన్ కింద పెద్ద ప్రమాదమే జరిగింది. శనివారం (అక్టోబర్ 19న) సాయంత్రం సమయంలో ఓ రన్నింగ్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే కారు మొత్తం దగ్ధమైపోయింది. సరిగ్గా మియాపూర్ మెట్రో స్టేషన్ కిందకు రాగానే కారులో మంటలు చెలరేగాయి. దీంతో.. అప్రమత్తమైన డ్రైవర్.. కారును పక్కనే ఆపేసి అందులో నుంచి బయటికొచ్చాడు. దీంతో.. పెద్ద ప్రమాదమే తప్పినట్టయింది.పటాన్ చెరువు నుంచి కూకట్‌పల్లికి వెళ్తోన్న కారు (వోక్స్ వ్యాగన్).. మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలోకి రాగానే.. భారీ శబ్దంతో ఒక్కసారిగా ఇంజన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో.. డ్రైవర్ వెంటనే కారు రోడ్డు పక్కన ఆపేసి అందులో నుంచి బయటికి వచ్చాడు. కిందికి దిగి ఏం జరిగిందో చూద్దామనేలోపే.. కళ్లముందే కారు మొత్తం మంటల్లో చిక్కుకుపోయి దగ్ధమైంది. అయితే.. కారు సరిగ్గా మెట్రో స్టేషన్ కింద.. మెట్ల దగ్గరే ఆపటంతో అక్కడున్న ప్రయాణికులు కొంత భయాందోళనకు గురయ్యారు. వెంటనే అగ్నిమాప సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలాన్ని చేరుకొని ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. అయితే అప్పటికే కారు మొత్తం దగ్ధమైపోయింది. కాగా.. కారులో అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నారు. ముంబై, హైదరాబాద్ హైవేపై ఈ అగ్నిప్రమాదం జరగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. మియాపూర్ నుంచి కూకట్‌పల్లి వరకు కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. సరిగ్గా.. సాయంత్రం ఆఫీసులు, విద్యాసంస్థలు మూసేసే సమయం కావటం.. రద్దీ ఎక్కువగా ఉండటం.. అదే సమయంలో ఈ ప్రమాదం జరగటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## మహిళ విజ్ఞప్తిపై స్పందించిన ప్రధాని..



నమస్తే హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ నమోదు కార్యక్రమం పండుగలా కొనసాగుతోంది.. ఈ డ్రైవ్ లో స్వయంగా పార్టీకి చెందిన అగ్రనేతలంతా పాల్గొంటున్నారు. ఇంటింటికి తిరుగుతూ పార్టీ సభ్యత్వాలను నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఒడిశాలో ఆసక్తికర పరిణామం చూటుచేసుకుంది. ఒడిశాలోని సుందర్‌ఘర్ జిల్లాలో బీజేపీ ఎంపీ బైజయంత్ జే పాండా అలాగే పలువురు నేతల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సమయంలో ఓ ఆదివాసీ మహిళ బీజేపీ సభ్యత్వం తీసుకుని మరి.. రూ. 100 ప్రధాని మోదీకి ఇవ్వాలంటూ అక్కడున్న నేతలను కోరింది.. దీంతో వారంతా వద్దంటూ ఆమెను వారించారు.. కానీ అదేమి వినకుండా.. మోదీకి ధన్యవాదాలు తెలిపేందుకు రూ. 100 తీసుకోని.. ఆయనకు ఇవ్వాల్సిందేనంటూ అక్కడున్న వారికి స్పష్టంచేసింది.. ఈ విషయాన్ని బీజేపీ బైజయంత్ జే పాండా తన ట్విట్టర్ లో షేర్ చేశారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఓ మహిళ మోదీకి ఇవ్వాలని రూ. 100 ఇచ్చిందని.. ఇది భారత పరివర్తనకు ప్రతిబింబం అంటూ షేర్ చేశారు. ఒడిశాలోని సుందర్‌ఘర్ జిల్లాలో సభ్యత్వం కోసం ఈ ఆదివాసీ మహిళ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలియజేయడానికి నాకు రూ. 100 ఇచ్చి మోదీకి ఇవ్వాలని పట్టుబట్టింది. ఆమె నేను ఏం చెప్పినా వినలేదు.. అవసరం లేదంటూ వివరణలను పక్కన పెట్టింది.. నేను చివరకు డబ్బులను తీసుకునే వరకు వాటిని తీసుకోనంటూ సమాధానం చెప్పింది. ఇది ఒడిశా.. భారత్ పరివర్తనకు ప్రతిబింబం.. జై జగన్నాథ్" అంటూ బీజేపీ ఎంపీ ఎక్స్ లో షేర్ చేశారు.

## రాష్ట్ర మంత్రివర్గ సమావేశం 26వ తేదీకి వాయిదా



నమస్తే హైదరాబాద్ : రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిపడింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 23న జరగాల్సి ఉండగా.. 26వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. 26న సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. అయితే, కేబినెట్ మీటింగ్ వాయిదాపడడానికి కారణాలు తెలియరాలేదు. అయితే, కేబినెట్ మీటింగ్‌లో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలతో పాటు హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించడం, రెవెన్యూ చట్టం, మూసీ బాధితుల అంశం, వరద నష్టం, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు వివరాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

## గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



2లో

# గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

గ్రూప్ 1 అభ్యర్థులు అలుపెరగకుండా ఆందోళ చేస్తుంటే, ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించడం సరికాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. గ్రూప్ -1 అభ్యర్థులు 10 మందిని సచివాలయానికి పిలిపించి మాట్లాడొచ్చు కదా అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో సీఎం రేవంత్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడితే అభ్యర్థుల సమస్యకు పరిష్కారం దొరకదని కేటీఆర్ అన్నారు. 'బండి సంజయ్ గ్రూప్ 1 పరీక్ష రాసేది లేదు. ఆయనకు చెప్పినా అర్థం కాదు. ఆందోళన చేస్తున్న అభ్యర్థులను సచివాలయానికి పిలిచి మాట్లాడండి' అని కేటీఆర్ సెటైర్లు వేశారు. గ్రూప్ 1 పరీక్షను ఓ నెలో, రెండు నెలలో వాయిదా వేస్తే కొంపలేం అంటుకుపోవని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనపై హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో శనివారం (అక్టోబర్ 19) మధ్యాహ్నం కేటీఆర్ మాట్లాడారు.గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనను పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కొత్త నాటకానికి తెర తీశారని కేటీఆర్ విమర్శించారు. 'కాంగ్రెస్‌లో తోటి నాయకులు గోతి కాడ నక్కల్లా కాచుకొని ఉన్నారు. రేవంత్ రెడ్డీ జాగ్రత్త అంటూ నిన్న ఆయనకు సూచనలు చెప్తారు బండి సంజయ్. ఇవాళ అశోక్ నగర్‌కు వచ్చి ఆందోళన చేస్తారు. అదే నేను అశోక్ నగర్ వెళ్లడానికి ప్రయత్నిస్తే.. పోలీసులను పెట్టి అడ్డుకున్నారు. బండి సంజయ్‌ని మాత్రం సీఆర్పీఎఫ్ బలగాలను పెట్టి వాళ్లే పంపించారు' అని కేటీఆర్ ఆరోపించారు.ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అశోక్ నగర్‌కు వచ్చి గ్రూప్ 1 అభ్యర్థులకు సాధ్యంకాని హామీలు ఇచ్చి రెచ్చగొట్టారని.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసే పద్ధతిలో విద్యార్థులతో ప్రవర్తిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. చేతిలో రాజ్యాంగం పట్టుకొని తిరుగుతున్న రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అణచివేత కనిపించడంలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు.

## నూతన ఏవో బజ్జూరి దివ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన ఫర్టిలైజర్ షాపు డీలర్లు

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండలంలో శనివారం ఫర్టిలైజర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా నడిదే సీతారాం రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బందూరి ఉమేష్ ,ప్రధాన కార్యదర్శిగా బిలేదే రాము, కార్యదర్శి వేల్పుల చంద్ర ప్రకాష్, కాదు గాని నరసింగరావు,సహాయ కార్యదర్శి ఉప్పుల ఉమేష్,కోశాధికారి పాము శ్రీధర్, కార్యవర్గ సభ్యులు, పెండం ప్రభాకర్, చిర్ర రాజు, బిట్ల వెంకన్న ను ఏకగ్రీవంగా ఫెర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు ఎన్నుకున్నారు అనంతరం మండల నూతన ఏవో బజ్జూరి దివ్య ను ఫెర్టిలైజర్ షాప్ డీలర్లు మర్యాదపూర్వకంగా



కలిసి శాలువాతో సన్మానించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):ఆల్విన్ కాలనీ 124 వ డివిజన్ పరిధిలోని కమలమ్మ కాలనీలో పదహారు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాండుగౌడ్, జిల్లా గణేష్, శివరాజ్ గౌడ్, కె.నరసింహులు, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గబ్బేట కరుణ్ జన్మదిన వేడుకలు...



కాజిపేట్ అక్టోబర్ 19 (నమస్తే హైదరాబాద్ ) 47వ డివిజన్ బిఆర్ఎస్వి నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ గబ్బెట కరుణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జన్మదిన వేడుకలను దాస్యం వినయ్ భాస్కర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు .స్వీట్ తినిపించి గబ్బెట కరుణ్ కు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా దీవించారు. అనంతరం మాట్లాడుతూ రాబోయే తరానికి యువతరం రాజకీయాలలో ముందు వరుసలో ఉండి ఉన్నత చదువులు ఎంత ముఖ్యమో ప్రజా క్షేత్రంలో చదువుకున్న వారు ముందు వరుసలో ఉండాలని ప్రజా సేవకు పాత్రులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేసినారు ఇంకా ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ బి ఆర్ ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ కొంద్ర శంకర్ అర్బన్ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ పోలపల్లి రామ్మూర్తి బి ఆర్ ఎస్ వి నాయకులు బైరపాక ప్రశాంత్ రాకేష్ యాదవ్ శ్రీకాంతాచారి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు

# పుట్టినరోజు సందర్భంగా వజ్రేష్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

బోడుప్పల్ అక్టోబర్ 19 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, బోడుప్పల్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఇన్చార్జ తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన సందర్భంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ 8త్ వార్డ్ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఎర్ర ఐలేష్ యాదవ్ (కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షుడు మేడిపల్లి), శ్రీధర్ రెడ్డి (రవి బి) (మేడ్చల్ లీగల్ సెల్ వైస్ చైర్మన్), ప్రభాకర్ రెడ్డి (కిష్టా రెడ్డి కాలనీ ప్రెసిడెంట్), సి హెచ్ శ్రీనివాస్ (కాంగ్రెస్ లీడర్), అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



ఖాజీపేట్ అక్టోబర్ 19 నమస్తే హైదరాబాద్ పశ్చిమ నియోజకవర్గం ఖాజీపేట్ మండలం 47వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల నాగేష్ మొదటి కుమారుడి రిసెప్షన్ రాజరాజేశ్వరి కన్వెన్షన్ హాల్లో జరగడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ప్రణయ్ మానస లను అక్షంతలతో ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్ బోయిన కుమార్ యాదవ్ మహిళా నాయకురాలు మద్దెల శోభారాణి 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ కాంటెస్ట్ కార్పొరేటర్ రాజారపు స్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్ ఇమ్మడి బాబు సత్యవరం మధుకర్ గంగుల రాజిరెడ్డి చిన్న విలియమ్స్ గారు సురేందర్ మహిళా నాయకురాలు అర్చన కృప మరియు దేవర రమేష్ విక్రాంత్ సాయి రాజు మహమ్మద్ ప్రేమ్ సమ్మయ్య ఇమ్రాన్ చింటూ, ప్రేమ్, అఖిల్, మున్నా, వినయ్, మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజలు లేని చోట పక్కా రోడ్డు అవసరమా ..?

**స్వలాభం కోసమే ఇండ్లు లేని చోట సీసీ రోడ్డు నిర్మాణం.**

**కార్ల సర్వీస్ సెంటర్ కోసమే సీసీ రోడ్డు నిర్మాణం.**

**అధికార పార్టీ వత్తిడితో కాదు ప్రజల అవసరాలు తీర్చడానికి పని చేయండి.**

**బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి డిమాండ్.**




నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి ):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 20 డివిజన్ పరిధిలో వరంగల్ జాతీయ రహదారిని ఆనుకొని రామచందర్ సింగ్ కాలనీ కి వెళ్ళడానికి రెండు రోడ్లు ఉన్నాయి. అందులో ఒక రోడ్డు లో ఒక్క నివాసిత ఇల్లు కూడా లేదు. దాదాపు 500 మీటర్ల సీసీ రోడ్డు 5 మీటర్ల వెడల్పు తో వేయడానికి ఆగమేఘాల మీద వెట్ మిక్స్ వేసి సీసీ వేయడానికి రెడీ చేశారు. ఆ రోడ్డు వల్ల హుందాయ్ షో రూమ్ సర్వీస్ సెంటర్ కి తప్ప వేరే ఉపయోగం లేదు. ఇక రాంచందర్ సింగ్ నగర్ కి ఆ రోడ్ కనెక్ట్ అయినా ముందు సీసీ రోడ్డు అందుబాటులో ఉంది. అంటే ఆకొత్త సీసీ రోడ్డు వల్ల ఉపయోగం హుందాయ్ కారు షో రూమ్ సర్వీస్ సెంటర్ వారికే తప్ప ప్రస్తుతం వేరేవారికి పెద్దగా ఉపయోగం లేదనే చెప్పొచ్చు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో పలు కాలనీ లలో అనుసంధానం చేసే రోడ్లు గుంతలతో మట్టి రోడ్లు ఉన్నాయి, కొన్ని చోట్ల భూగర్భ డ్రైనేజి పైప్ లైన్లు వేయాల్సి ఉంది. కొన్ని చోట్ల టెండర్ అయి పనులకు నోచుకోలేదు... మరికొన్ని చోట్ల ప్రారంభించి సగం చేసి పెండింగ్ లో ఉన్నాయి. ఇక ముంపు ప్రాంతాలలో వరద మురుగు నీరు పోవడానికి పైప్ లైన్లు వేయాల్సి ఉంది. వివిధ డివిజన్ల కాలనీ ప్రజలు పలు మార్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా, ప్రజా ప్రతినిధులు చెప్పినా నిధులు లేవని దాటేస్తున్నారు. మరి ఇప్పుడెలా ఇల్లు లేని దగ్గర దాదాపు అర కిలోమీటర్ సీసీ 15 ఫీట్ల వెడల్పుతో వేస్తున్నారు అని ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. ఇక నైనా వాణిజ్య సముదాయాలకు కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత ఉన్న పనులపై దృష్టి పెట్టి అభివృద్ధి పనులు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అంతకుముందు కౌన్సిల్ ఆమోదించిన పనుల తీర్మానాలను పక్కనపెట్టి ప్రాధాన్యత లేని పనులను సొంత ప్రయోజనాల కోసం చేపట్టడం ఎంతవరకు సబబు అని ప్రజలు అంటున్నారు. గత తీర్మానాలతో అభివృద్ధి పనులు చేపడితే జరిగే నష్టమేమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ కమీషనర్ ఇకనైనా అధికార పార్టీకీ తొత్తుగా మారకుండా ప్రజా సమస్యలు తీర్చేవిధంగా పనులు చేయండని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘుపర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## జనగాం గీత పనివారాల సంఘం నూతన అధ్యక్షులు గా ఎన్నికైన నాతి కృష్ణయ్య







**నమస్తే హైదరాబాద్ :** జనగాం గ్రామంలో గీత పనివారల సంఘం నూతన అధ్యక్షుడిగా నాతి కృష్ణయ్య ను గౌడ్స్ సోదరులు ఎన్నుకున్నారు.అనంతరం నూతన అధ్యక్షులు నాతి కృష్ణయ్య గీత పనివారాల సంఘం ఎదుట గీత కార్మికుల జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. ఆల్ ఇండియా టాడీ టాపర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు. భారత కమ్యునిస్టు పార్టీ నాయకుడు మాజీ పార్లమెంటు సభ్యుడు కీ.శే కామ్రేడ్ బొమ్మగాని ధర్మ భిక్షం గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాతి వెంకటయ్య, కొండూరు మల్లేష్,తండా యాదయ్య, యాసరపు యాదయ్య, యాదరపు ఊశయ్య,డాక్టర్ లక్ష్మయ్య,మొగుదాల యాదయ,కొండూరు లక్ష్మణ్, శనిగల జంగయ్య, శనగల అంజయ్య, కొండూరు ముత్యాలు, కొండూరు స్వామి,కందుల లింగయ్య, కొండూరు యాదయ్య,కొండూరు రవి, మోగుదాల యాదయ్య, నాతి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిస్ బ్యాంకు ఆధ్వర్యంలో రూ. 10 ల నాణేలు చెల్లుబాటుపై అవగాహన







**నమస్తే హైదరాబాద్ :** రిజర్వు బ్యాంకు ఆదేశాల మేరకు హైదరాబాదులోని బీరంగూడ యాక్సిస్ బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యంలో రూ 10 ల. నాణేల చెల్లుబాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొందరు 10 నాణ్యాలు చెల్లుబాటు కావడం లేదు అంటూ వాటిని నిరాకరిస్తూన్నరు. అది చట్టరీత్య చెల్లుబాటు కాదు అని బ్యాంకులలో ?10 నాణ్యాలు చెల్లుబాటు అవుతాయని,ఈ సందర్భంగా పేర్కొన్నారు. బీరంగూడ బ్రాంచ్ పరిధిలోని వివిధ షాపుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ యాక్సెస్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్, కె శ్రీనివాసరావు, బ్యాంకు ఉద్యోగస్తులందరూ అవగాహన కల్పించారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన కస్టమ్స్ డిఎస్పి గంగాధర్

**అందరూ ఐక్యమత్యంగా ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుంది**

**హరిదాస్ పల్లి పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవేందర్ యాదవ్**

**నమస్తే హైదరాబాద్ :** వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని హరిదాస్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కస్టమ్స్ డిఎస్పి గంగాధర్ విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. శనివారం కస్టమ్స్ డిఎస్పి గంగాధర్ హరిదాస్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, హరిదాస్ పల్లి గ్రామంలోని సుమారు10 మంది యువకులకు ఉపాధి కల్పిస్తానని అన్నారు. పాఠశాల విద్యార్థులు పిక్నికి హరివిల్లు రిసార్ట్ కు వచ్చి ఆడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవేందర్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామస్తులు అందరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ముఖ్యంగా యువకులు గ్రామ అభివృద్ధిలో ముందు వరుసలో ఉండాలని అన్నారు. గ్రామ అభివృద్ధిలో తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలియజేశారు. గ్రామస్తులందరూ కలిసి విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన కష్టం డీఎస్పీ గంగాధర్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉ









పాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద ఎంకప్ప, పత్తి కాశయ్య, అంజయ్య, విజేందర్, గౌస్, రవి, బాలయ్య, శ్రీనివాస్, రాజు, వీరేశం, అనిల్, అంజయ్య, శ్రీశైలం,అనంతయ్య, విజయ్,రాములు,ప్రభాకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి



**టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు**

**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్ పై జరిగిన దాడిని టీ జే యూ మండల కమిటీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు . జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు . జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని వారిని కోరారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల కార్యదర్శి పొనగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్రంలో చిందు యక్షగాన కళాకారులను విస్మసించిన ప్రభుత్వం

**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రంలోని జె ఎస్ ఏ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో చిందు యక్షగాన కళాకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంతరించిపోతున్న చిందు యక్షగానకలను కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నారా చంద్రబాబు నాయుడు అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో యక్షగాన కలలకు పెద్దపీట వేశారు,తెలంగాణ వచ్చిన తర్వాత బతుకులు మారుతాయి అని ఆశతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు నిరాశే మిగిలింది,తాతల కాలం నుండి కలలేనమ్ముకొని జీవిస్తున్న యక్షగాన కలలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తుంది, వ్యవసాయం చేసుకోవడానికి భూమి లేదు ఉండడానికి ఇండ్లు కూడా సరిగ్గా లేవు ఉద్యోగాలు లేవు రిజర్వేషన్ లో గుర్తింపు లేదు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర సర్వే చేయించి సరైన నిర్ణయం తీసుకొని సమషిత స్థానం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు,అనంతరం నూతనంగా మండల మండల కమిటీని



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గడ్డం రామ నరసయ్య ఉపాధ్యక్షులుగా గడ్డం ధనంజయ్ ప్రధాన కార్యదర్శిగా గడ్డం నాగరాజు గౌరవ అధ్యక్షులుగా గడ్డం రాజలింగం, వెంకటయ్య ,చంద్రమౌళి ,నరేందర్, శ్యామసుందర్ ,రాంబాబు, నరేష్ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సుదర్శనం యాదగిరి,స్వామి,వెంకటాద్రి, ముత్తిలింగం,నాగభూషణం రాములు,సుధాకర్,వెంకట రాములు,శ్రీనివాస్,బిక్షపతి, చక్రపాణి,నరేష్,నాగేష్,గణేష్, మహేష్,ప్రవీణ్,రమేష్, అమరేందర్,మోహన్ బాబు, సాయికుమార్,శౌరి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల అభ్యున్నతే తమ ట్రస్టు లక్ష్యం-చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్




**నమస్తే హైదరాబాద్ :** గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థుల అభ్యున్నతే తమ లక్ష్యమని తలకొక్కుల చంద్రకళ, లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మణ్ పేర్కొన్నారు. శనివారం చౌదరిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎల్ఈడి టివి, స్క్రీన్ అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతుండగా, పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు మెడల్స్, నగదు ప్రోత్సాహకాలు, పాఠశాలల్లో తాగునీటి వసతులు, విద్యార్థులకు స్టడీ మెటీరియల్, నోట్ బుక్స్ పంపిణీ, ఎల్ఈడి టీవీల అందజేత తదితర కార్యక్రమాలు చేపట్టి పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా ఉన్నత విద్య కోసం ఆర్థికంగా ప్రోత్సహిస్తుండగా, తాను చిన్నతనంలో పడిన కష్టాలు నేటితరం పేద విద్యార్థులు పడకూడదనే లక్ష్యంతో వారి అభ్యున్నతికి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తున్నట్లు చెప్పారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వంతోపాటు దాతల సహకారం ఎంతో అవసరమని హెచ్ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్, ట్రస్ట్ నిర్వాహకులు దుర్గా ప్రసాద్, మధు సూధన్ ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎల్లండి శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నమస్తే హైదరాబాద్ : మండలకేంద్రానికి చెందిన గుంజ చిన్న నరసింహా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందదాంతో శనివారం మృతుడి కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఐటిపాముల రవీంద్ర 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీను, రాచమల్ల తిరుపతయ్య, గొలుసుల దుర్గ, పిట్టల శంకర్, నాగేల్లి కృష్ణ, గొలుసుల కనకయ్య, గుంజ మహేష్, వరికుప్పల మురళి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నమస్తే హైదరాబాద్ : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఆకస్మిక దానికి నిర్వహించారు. సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆస్పత్రిలో రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వ్యాక్సినేషన్ను పరిశీలించారు. ప్రతిరోజు హాస్పిటల్ కు ఇంతమంది రోగులు వస్తున్నారని డాక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీ ల లక్ష్యం ఉందని ప్రశ్నించారు. ఇప్పటిదాకా ఎన్ని చేశారని ఆరా తీశారు. నిద్ర మాట్లాడితే హాస్పిటల్ కి వచ్చి రోగులకు సిటిజన్ వ్యాధులపై అవగాహన కల్పించాలని వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# టీతోపాటు సరదాగా రస్క్ తింటున్నారా..?



వేడి వేడి టీతో పాటు రస్క్‌లను ఆస్వాదిస్తూ తినడం భారతదేశంలో ఒక సాధారణ పద్ధతి. ప్రతి రోజూ ఉదయం చాలా మంది టీతో పాటు రస్క్ బిస్కెట్లు తినడానికి ఇష్టపడతారు. ఇంకా సాయంత్రం వేళల్లో కూడా ఇదే స్నాక్స్ ను అనుసరిస్తారు.. చాలామంది దీనిని ఆరోగ్యకరమైన స్నాక్ అని భావిస్తారు. అయితే రస్క్‌లు మన ఆరోగ్యానికి నిజంగా ప్రయోజనకరమా?.. తింటే ఏమవుతుంది..? అనే విషయాలకు వస్తే.. నిపుణుల అభిప్రాయం ప్రకారం రస్క్ బిస్కెట్లలో మీ ఆరోగ్యానికి హాని కలిగించే అనేక అంశాలు ఉన్నాయి.. ఇవి స్లో పాయిజన్ లాగా మారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి..ఈ మేరకు డైటీషియన్ రిచా గంగాని ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు.. రస్క్ ఆరోగ్యానికి ప్రమాదకరం అని పేర్కొన్నారు. రస్క్ ప్రాథమికంగా పిండి, చక్కెర, చౌక నూనెల (పామాయిల్ వంటివి) మిశ్రమం అని చెప్పారు. ఇందులో చాలా ట్రాన్స్ ఫ్యాట్, షుగర్ ఉన్నాయి. ఇది గుండె ఆరోగ్యానికి, శరీర బరువుకు ప్రమాదకరం. ఇది కాకుండా, గ్లూటెన్, అనేక రకాల ఆహార పదార్థాలు దీనికి జోడిస్తారు. ఇది ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది.

# ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు స్టేషనరీ వితరణ



నమస్తే హైదరాబాద్ : స్ఫూర్తి ఫౌండేషన్ వియ్యూరి శ్రీవ్యల్,ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుడు శశి ప్రకాష్ గారి ఆర్థిక సహాయంతో షాబాద్ మండలంలోని ప్రాథమిక పాఠశాల మన్మర్రిలో చదువుకునే విద్యార్థులందరికీ ఎగ్జామ్ ప్యాడ్స్,నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిల్లు,షార్ప్ నర్స్,ఎరాజర్,స్కేల్స్,కంబాక్స్,పలకలు తదితర విద్యసామాగ్రిని పేరెంట్ టీచర్ సమావేశంలో విద్యార్థులకు వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మౌర్య,మరియు ప్రొటెక్షన్ ఆఫీసర్ నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్ భానుప్రకాష్ మాట్లాడుతూ... సోమవారం నుండి జరగబోయే సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలకోసం విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని, వీటితోపాటు భవిష్యత్తులో రాయబోయే పోటీ పరీక్షల కోసం ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని, చదువుతోపాటు ఆటపాటల్లో కూడా రాణించాలని, విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడానికి దాతల సహకారంతో విద్యార్థులకు కావలసినటువంటి విద్యా సామాగ్రిని అందించడం జరుగుతుందనితెలియజేస్తూ,విద్యార్థులు ఇంటిదగ్గర చదువుకోవడానికి తల్లిదండ్రులు చక్కటి ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని,ఇంట్లో ప్రత్యేకమైన స్టడీ కార్నర్ ఏర్పాటు చేసి ఇంటిదగ్గర నిరంతర విద్యాభ్యాసం జరిగేలా చూడాలని,పిల్లలకు మంచి చెడుల గురించి తెలియజేస్తూ సెల్ ఫోన్ కు దూరంగా ఉంచి వారి ప్రవర్తన ఎప్పటికప్పుడు గ్రహిస్తూ,వారి బంగారు జీవితానికి బాల్య దశ నుండే బాటలు వేయాలని తెలపడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటమ్మ,మాజీ ఎస్ఎంసి చైర్మన్ వెంకటేష్ విద్యార్థుల తల్లిదండ్రులు రవి,మల్లేష్, సురేష్,యూసుఫ్,బిక్షపతి, శంకర్,రాజు,రామ్ చందర్, శంకరయ్య,లక్ష్మి,నీలవేణి, యాదమ్మ,రాధిక,నాజియా,ప్రమీల,హరిత,సరిత తదితరులు పాల్గొన్నారు.

# 22న చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయాలి

## ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఇవ్వాలని లేకుంటే ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తాం ..



నమస్తే హైదరాబాద్ : భువనగిరి %ాజ,ా, దీజ,జుదీజ%, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి ?7,000 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు ఈనెల 22వ తేదీన చలో కలెక్టరేట్ %=ఙా,వీ=ా% ఆఫీస్ల ముట్టడిలను విజయవంతం చేయాలి భువనగిరి టౌన్ లో విద్యార్థులతో కలిసి కరపత్రం విడుదల చేశారు ముఖ్య నాయకులుగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన సురేష్, శక్తి మిషన్ వ్యవస్థాపకులు కద్తాల శ్రీనివాస్ సమావేశం ఉద్దేశించి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని 22వ తేదీన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి స్త్రైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కొనడని డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు డబ్బులు ఇవ్వడానికి ఉండవా మూసిల మురికి తీయడానికి ? లక్ష50 వేల కోట్లు ఉంటాయి భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి విద్యార్థుల మీద కమిషన్లు రావు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి దక్కింది వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలి ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి, స్కాలర్షిప్లు 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి, కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు ఈ సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన సురేష్, శక్తి మిషన్ వ్యవస్థాపకులు కడతాల శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, సతీష్,సిద్దు, నవీన్,లోకేష్,శివ,నితీష్ శిరీష మానస నివేదిత మహేందర్ పి.శివ, ఆకాష్ హరీష్ బన్నీ తదితరులు పాల్గొన్నారు

# 'కష్టాలే రాటు దేలేలా చేశాయ్..'



ధర్మారం, అక్టోబర్ 19: ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివాడు ఆయన. కానీ కాలం కలిసి రాకపోవడంతో బతుకు తెరువు కోసం టీకొట్టు పెట్టుకున్నాడు. కానీ తను చేస్తున్న పనిని అందరూ ఎగతాళి చేసినా.. పంటి బిగువున బాధను భరించాడు. కాలం కలిసిరానప్పుడు తగ్గి ఉండటంలో తప్పు లేదని భావించి పోటీ పరీక్షల కోసం పట్టుపదలతో శ్రమించాడు. శ్రమను నమ్ముకుని సర్కార్ కొలువు కోసం పాటుపడిన ఆయనను ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు వరించాయి. నాడు చులకనగా మాట్లాడిన వారే నేడు శభాష్ అంటూ ప్రశంసించడం మొదలు పెట్టారు. తెలంగాణలోని పెద్ద పల్లి జిల్లా ధర్మారంకి చెందిన ఉడాన్ శివమహేశ్ కుమార్ విజయగాథ ఇది. పెద్దపల్లి జిల్లా ధర్మారంలో శివమహేశ్ కుమార్ పేరు ఆరునెలల క్రితం ఎవ్వరికీ తెలియదు. కానీ ఈ పేరు ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మార్మోగిపోతోంది. ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే గగనమైన నేటి రోజుల్లో వరుసపెట్టి ఐదు సర్కారీ కొలువులు కొట్టడంతో అంతా ఆశ్చర్యపోతున్నారు. గతేడాది గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడిగా ఎంపికైన శివ మహేశ్.. అక్కడి నుంచి వరుసగా టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్.. తాజాగా డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. టీఎస్‌పీఎస్సీ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జూనియర్ లెక్చరర్ పోస్టులకు రెండో ర్యాంకు సాధించాడు. మహేశ్ ప్రయాణం మొదలైందిలా.. మహేశ్‌కి చిన్నతనం నుంచే హిందీ సబ్జెక్టు అంటే విపరీతమైన ఆసక్తి. దాంతో ఎంఏ హిందీ చదివి, హిందీ పండిత్ శిక్షణ కూడా పూర్తి చేశాడు. మూడేళ్లపాటు వివిధ ప్రైవేటు స్కూళ్లలో హిందీ టీచర్‌గా పని చేశాడు. కానీ అత్తెసరు జీతంతో కష్టాలు ఈదసాగాడు. దీంతో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కసి అతనిలో మరింత ఎక్కువైంది. సాయంత్రం దాకా విధులు నిర్వర్తించి, అర్ధరాత్రి వరకు టీచరు ఉద్యోగానికి సిద్ధమయ్యేవాడు. అలా సన్నద్ధమవుతూనే 2017 డీఎస్సీలో జిల్లాస్థాయిలో రెండో ర్యాంకుతో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. కానీ కోర్టు కేసుల కారణంగా ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదు. అయినా అధైర్య పడకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగపరచుకున్నాడు. అయితే ఓ మోస్తరుగా గడిచి పోతున్న అతడి జీవితాన్ని కరోనా అతలాకుతలం చేసింది. పని చేస్తున్న స్కూల్ మూతపడటంతో ఉపాధి కరవైంది. దాంతో కుటుంబ పోషణకు పక్క ఊరిలో చాయ్ దుకాణం తెరిచాడు. అప్పుడు చాలామంది నానారకాలుగా ఎగతాళి చేశారు. అయినా అదేమీ పట్టించుకోకుండా సాయంత్రం వరకు టీపాయింట్ నడిపి, ఆ తర్వాత చదువుకునేవాడు. 2023 ప్రభుత్వ ఉద్యోగ ప్రకటనలు రావడంతో అదే ఏడాది జనవరిలో కరీంనగర్ వెళ్లాడు. మిత్రుడి గదిలో ఉంటూ, రోజుకు ఐదు రూపాయల భోజనంతో సరిపెట్టుకుంటూ ప్రిపరేషన్ సాగించాడు. ఆ తర్వాత తను రాసిన ప్రతి పరీక్షలోనూ వెనుదిరిగి చూడలేదు. తనను చూసి నవ్విన వారందరికీ వరుస విజయాలతో సమాధానం ఇచ్చాడు. ప్రస్తుతం జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న మహేశ్.. గ్రూప్-1 ఉద్యోగమే తన లక్ష్యమంటున్నాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..